విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 24, మార్చి 2024 4పేజీలు

ఎన్నికల సిరాచుక్క చరిత్ర ఇదే

విశాలాంధ్ర – కొండాపురం :: సార్వత్రిక ఎన్నికలకు నగారా మోగింది. రాష్ట్రంలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఓటు వేశామనడానికి గుర్తు చేతి వేలికి వేసిన సిరా చుక్క ఓటు హక్కు వినియోగించుకున్నందుకు గుర్తుగా ఎడమ చేతి చూపుడు వేలి గోరు, కింద చర్మం మీదికి వచ్చే విధంగా నారింజ రంగులో గల ఇంకు చుక్క వేస్తారు. 1962 సార్వత్రిక ఎన్నికల నుంచి ఈ విధానం ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. ఈ సిరాలో సిల్వర్ నైట్రేట్ ఉండడం వల్ల వెంటనే చెరిగిపోదు. ఈ సిరా కనీసం 72 గంటల నుంచి 3 వారాల పాటు ఉంటుంది. ఈ ఇంకును కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ కంపెనీ తయారు చేస్తుంది. ఈ సంస్థను 1937లో మైసూర్ మహారాజ్ కృష్ణరాజ వాడియార్ 4 స్థాపించారు. స్వాతంత్ర్యం తరువాత మైసూర్ రాజుల ఆధీనంలో ఉన్న ఈ కంపెనీని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకుంది. 20 మిల్లీలీటర్ల సిరా దాదాపు 1000 మంది ఓటర్ల వరకు ఉపయోగించవచ్చు. ఈ సిరాను మన దేశంలో జరిగే ఎన్నికలలోనే కాక విదేశాలకు కూడా సరఫరా చేస్తున్నారు.

స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ హాల్ ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర–నెల్లూరు కార్పొరేషన్ : నగర పాలక సంస్థ రూరల్ నియోజకవర్గ పరిధిలోని కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ ఏర్పాట్లను నెల్లూరు సిటీ -117 అసెంబ్లీ నియోజకవర్గం ఈ.ఆర్.ఓ./కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా లతో కలిసి పరిశీలించారు. ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఈ.వి.ఎమ్ మెషీన్లలను భద్రపరించేందుకు, ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించేందుకు కళాశాల భవనంలోని సౌకర్యాలను కమిషనర్ పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు ఏర్పాట్లపై తగు సూచనలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ లవన్న, నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ శర్మద, ప్లానింగ్, ఇంజనీరింగు విభాగం అధికారులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించండి

జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్



విశాలాంధ్ర–నెల్లూరు కార్పొరేషన్: ఎన్నికల శిక్షణా తరగతులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని నెల్లూరు సిటీ అసెంబ్లీ 117 నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ మాస్టర్ ట్రైనర్స్ కు సూచించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మాస్టర్ ట్రైనర్స్ కు రిటర్నింగ్ అధికారి నేతృత్వంలో జిల్లా ఎన్నికల ట్రైనింగ్ స్పెషల్ ఆఫీసర్ / ఎస్.వి.ఈ.ఈ.పి నోడల్ అధికారి బాపిరెడ్డి శిక్షణను శనివారం అందించారు. వచ్చే వారంలో నిర్వహించనున్న ఎన్నికల శిక్షణలో భాగంగా పోలింగ్ అధికారులు, సహాయక పోలింగ్ అధికారుల విధివిధానాలను వివరించారు. శిక్షణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన ఏర్పాట్లు, మెటీరియల్ పరిశీలించుకోవడం, మెటీరియల్ స్వాధీనం పొందాక పోలింగ్ కేంద్రాలకు తరలించడం, మార్క్ పోల్ విధానం, ఈ.వి.ఎమ్ ల సీలింగ్ విధానం, ప్రతికూల పరిస్థితుల్లో ఈ.వి.ఎమ్ ల రీ ప్లేస్ మెంట్, వి.వి ప్యాట్ల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో డిస్ప్లే బోర్డులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సెక్టర్ అధికారులు, సెక్టర్ పోలీస్ అధికారులకు శిక్షణా తరగతులను నిర్వహించి వారి విధి విధానాలను వివరించారు. బహిరంగ సభలు, ర్యాలీలు, సమావేశాలకు అనుమతులు మంజూరు చేయడం, నియోజకవర్గ పరిధిలో క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించడం, అభ్యర్థులు వినియోగిస్తున్న కార్లు ఇతర అంశాలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు నివేదికలను అందించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో డిఎస్పీ డి. శ్రీనివాసులు రెడ్డి, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఏ.ఆర్.ఓ దేవీ కుమారీ, పి.వెంకటరమణ, ఏఈఆర్ఓ వేంకటేశ్వర రావు, తహశీల్దార్ పద్మనాభుడు, డిపిఆర్ఓ ప్రసాద్, మేనేజర్ ఇనాయతుల్లా, ఎన్నికల డిటి లు స్వర్ణ, మాధవి, చక్రపాణి సిబ్బంది పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చిన వారికే ఓటు వెయ్యండి:కాకాని



విశాలాంధ్ర–ముత్తుకూరు: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పూర్తిస్థాయిలో హామీలను నెరవేర్చిన వారిని గుర్తించి ఓటు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంమండలంలో తొలిసారిగా పైనాపురం, నేలటూరు పంచాయతీలో జరిగింది. ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు నాయుడు రైతులకు, మహిళలకు, వివిధ వర్గాల వారికి అనేక హామీలను ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని తెలిపారు. అలాగే 2019 ఎన్నికల్లో తమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి తనకు ఓటు వేయాలని నిర్భయంగా ప్రజలను అడుగుతున్నాడని ఆయన తెలిపారు. ఎన్నికల అనంతరం టిడిపి, బిజెపి, జనసేన కూటమి చిన్న బిన్నమై అయిపోతుందని ఆయన తెలిపారు. తాను సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలకు గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగింద న్నారు. మసికారేతర ప్యాకేజీ పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అలాగే మత్స్యకారులకు ఫిషింగ్ చిట్టి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే మండల కేంద్రంలో మత్స్య మార్కెట్ ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రైవేట్ ప్రాజెక్టులలో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వాలన్న చట్టం కూడా తమ ప్రభుత్వం చేసింది అన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపొంది ప్రభుత్వ ఏర్పాటయ్యాక ఈ చట్టాన్ని తప్పనిసరి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఏమైనా పనులు పెండింగ్లో ఉంటే వాటిని కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సర్వేపల్లి నియోజకవర్గంలో తనపై పోటీ చేసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో చంద్రబాబు నాయుడు నాలుగుసార్లు నియోజకవర్గంలో ఓడిపోయిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మళ్ళీ టిక్కెట్ ఇచ్చాడన్నారు. అయితే తనను ఒక్కసారి గెలిపించాలంటూ సోమిరెడ్డి ప్రజలను ప్రాధే పడుతున్నాడని, కరోనా కష్ట కాలంలో నియోజకవర్గ ప్రజలను వదిలేసి పారిపోయాడన్నారు. సోమిరెడ్డి బతికినంత కాలం సర్వేపల్లి నియోజక వర్గాన్ని వీడే ప్రసక్తే లేదని ఆయన జోస్యం చెప్పారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం చంద్రబాబు కు పరిపాటి అని ఆయన గుర్తు చేశారు. అలాగే నేల టూరు గ్రామాన్ని తరలించేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నానని వాటిని కూడా నెరవేర్చడం జరుగుతుంది అన్నారు. సర్వేపల్లి ప్రజలు ఇప్పటికే తనను పర్యాయాలు గెలిపించారని, మూడవసారి కూడా తనను గెలిపించి సర్వే నియోజకవర్గంలో హ్యాట్రిక్ సాధించేలా తనకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మె ట్టా విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, ఎంపీటీసీ సభ్యులు శివ, చీకిరి సీనమ్మ,నాయకులు నెల్లూరు శివప్రసాద్, శ్వేపా రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఈపూర్ కోటారెడ్డి, ఈపూర్ గిరిధర్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, జానకిరామిరెడ్డి, మౌలాలి,సర్పంచులు కావలి విజయ్ కుమార్, భక్తాని కనకయ్య, అన్నా బతిని కృష్ణవేణి, మస్తానమ్మ, ఆలపాక సీనయ్య పాల్గొన్నారు.

బిజెపి నుండి దేశాన్ని కాపాడుకుందాం

: రైతు సంఘం నాయకుల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, అఖిలభారత యువజనసంఘం, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ సంఘం లా ఆధ్వర్యంలో శనివారం రాత్రి నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ వద్ద కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్థంతి సందర్భంగా మతోన్మాతులను ఓడిద్దాం మత తత్వ శక్తులను అధికారుల నుండి తరిమేద్దాం, సామ్రాజ్యాన్ని కాపాడుకుందాం తెలిపారు. ముఖ్యంగా బ్రిటిష్ సామ్రాజ్య వాదుల నుండి భారత దేశాన్ని విముక్తి చేయడానికి విద్యార్థుల్ని, యువకుల్ని పెద్ద ఎత్తున ఉద్యమాల్లోకి తీసుకురావడంలో కీలక పాత్ర వహించిన భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా నేడు దేశంలో చాందస మతతత్వ వాదాన్ని పెంపొం దిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపిప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు . ఆనాడు భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వం ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు పెట్టి పబ్బం కడుపుకోవాలని చూస్తే భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్, అల్లూరి,చంద్రశేఖర్ ఆజాద్ లాంటి వాళ్లు కుల, మతాల కతీతంగా భారతీయులందరినీ ఏకం చేసి పోరాటాల్లోకి తీసుకువచ్చారని తెలిపారు. 1931 మార్చ్ 23న నవ్వుతూ వురి కంభం ఎక్కిన భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవుల యొక్క స్ఫూర్తితో తండోపతండాలుగా యువకులు స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడం వల్లే దేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. నేడు సరిగ్గా సామ్రాజ్యవాద శక్తులు భారతదేశంలో చొరబడి ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నారని అన్నారు. నేడు దేశంలో పాలకులు నిరుద్యోగాన్ని,పేదరికాన్ని పెంచి పోషిస్తున్నారని కులం పేరుతో, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి ప్రయత్నాలు చేస్తున్నారని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు,కార్పొరేట్ వారికి చౌకబారుగా అమ్మి వేస్తున్నారని తెలిపారు.

సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: వైసిపి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు, వైసీపీ నాయకుడు తాళ్లూరి రాము ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజలు చేయించారు. కార్యక్రమంలో జబ్బార్, విజయ్, రవి, షరీఫ్ , వినోద్ పాల్గొన్నారు.

మండల టిడిపిలో ఎవరికి వారే యమునా తీరే

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలం తెలుగుదేశం పార్టీ లో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందని ఆ పార్టీ నాయకులలోనే చర్చగా మారింది. ఎన్నో సంవత్సరాలుగా పార్టీని అంటి పెట్టుకుని , కష్ట నష్టాలను ఎదుర్కొని, ఆర్థికంగా నష్టపోయినా కూడా పార్టీ శ్రేయస్సే ధ్యేయమంటూ పనిచేస్తున్న నాయకులు కొందరైతే, పార్టీలు మారుతూ తమదే శాసనమంటూ హుకుం చేసేవారు కొందరని పార్టీ వర్గాలలో ప్రచారం జోరుగా సాగుతోంది. బొల్లినేనికి టికెట్ విషయంలో నాయకుల మధ్య అంతరం పెరిగిన విషయం విధితమే. అయితే కాకర్ల సురేష్ జలదంకి లోని స్థానిక కళ్యాణమండపంలో టిడిపి పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం ఇటీవల నిర్వహించగా ఆ సమావేశానికి కొందరు నాయకులు డుమ్మా కొట్టారు. ఆ సమావేదానికి వచ్చిన కొందరు నేతలు మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన అందరూ నేతలతో కలిపి సమావేశం ఏర్పాటు చేయాలని, అందరిని సమన్వయ పరచాలని కాకర్లకు విజ్ఞప్తి చేశారు. ఒకటి రెండు రోజుల్లోనే సమావేశం నిర్వహించి సమస్యకు పరిష్కారం చేస్తారని అందరూ అనుకున్నారు. అయితే పార్టీలోకి కొత్త కొత్త నాయకులు వస్తూ ఉండడం, కొద్దిరోజుల ముందు అధికార పార్టీలో ఉండి మరల పార్టీలోకి చేరుతుండడంతో పాత నాయకులలో ఆందోళన మొదలైంది. ఉన్నవాళ్లతోనే వేగలేక పోతుంటే మాపైన పెత్తనాల అంటూ పేరు చెప్పని కొందరు నేతలు మదన పడుతున్నారు. టిడిపి జనసేన బిజెపి అన్ని పార్టీలు కలసి రాష్ట్రస్థాయిలో ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా పనిచేస్తుంటే, జలదంకి మండలంలో జనసేన, టిడిపి నాయకుల మధ్య సత్సంబంధాలు తప్ప బిజెపి నాయకులు ఇప్పటివరకు ఎక్కడా ,ఏ కార్యక్రమంలో పాల్గొన్న దాఖలాలు లేవని నేతలలో చర్చలు సాగుతున్నాయి. ఏది ఏమైనా ఉదయగిరి టిడిపి ,బిజెపి, జనసేన పార్టీల అభ్యర్థి కాకర్ల సురేష్ జలదంకి మండలంలో టిడిపి పార్టీ నాయకులతో (మొన్న గైర్హాజరైన నేతలతో కలిపి) సమావేశం ఏర్పరిచి, నాయకుల మధ్య సత్సంబంధాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని జలదంకి మండలంలోని పార్టీ అభిమానులు కోరుతున్నారు.

గుడ్లూరులో భగత్ సింగ్‌కి ఘన నివాళి

విశాలాంధ్ర-గుడ్లూరు: గుడ్లూరు లో అమరజీవి కామ్రేడ్ భగత్ సింగ్ తొంబై మూడు వర్ధంతి స్థానిక ఆటో స్టాండ్ లో డివైఎఫ్ఐ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ గుడ్లూరు మండల అధ్యక్షులు గుత్తి స్టాలిన్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి మద్దిశెట్టి జాలయ్య మాట్లాడారు. ప్రతి గ్రామంలో భగత్ సింగ్ చిత్రపటాలను భగత్ సింగ్ విగ్రహాలను ఏర్పాటు చేసి ఆయన ఆశయ సాధన కోసం యువత పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మన్యం సుబ్రహ్మణ్యం టి ఓంకార్ కేవీ మహేష్ సిపిఎం నాయకులు దామా కృష్ణయ్య కొమరగిరి అంజయ్య ఎం వెంకటేశ్వర్లు ఆర్ మాల్యాద్రి, ఐద్వా మండల కార్యదర్శి సుంకర విజయలక్ష్మి మాజీ డివైఎఫ్ఐ నాయకులు చుండూరు కొండయ్య వల్లంరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామమందిర పునర్నిర్మాణంపై గ్రామ పెద్దలతో సమీక్ష

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు లోని శ్రీ రామ మందిరం పూరాతనం కావడంతో శ్రీరామ మందిరం మరియు అంజనేయ స్వామి దేవస్థానముల పునర్నిర్మాణం కోరకు రాపూరు స్థా నిక పెద్దలతో సమీక్షా సమావేశం ఏటూరు పుల్లారెడ్డి,దామిశెట్టి సురేష్ (బంగారంగడి)ల అధ్వార్యాన సమా వేశం లో చర్చించడం జరిగింది శ్రీరా మ నవమి తదనంతరం పునర్ని ర్మాణం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,కమిటి ఏర్పాట్లు ని ధుల సేకరణ,కార్యక్రమం పై చర్చించ డం జరిగింది.ఉగాది నుండి కమిటి ఏర్పాట్లు,కమిటి రిజిస్ట్రేషన్ చెయ డం తదుపరి కార్యాచరణ.ఇదివరకె బండి వేణు గోపాల్ రెడ్డి దాతృత్వం తో నిర్మాణా నికి 5,11,116/- తెలి యజెసి వున్నారు.కులమత బెదాలు లెకుండా పునర్నిర్మాణంకు ప్రతి ఒక్క రు బాగస్థులై శ్రీ రామ, అంజనేయా స్వాముల కృపాకటాక్షలు పొందగల రు.ఈ కార్యక్రమంలో శివాలయం ప్రధాన అర్చకులు రామనేధేశ్వర శర్మ,పార్లపల్లి రామ్మూర్తి,రాపూరు గోపీ కృష్ణ,డాక్టర్ కందుకూరు మస్తా న్ బాబు,పాలవల్లి సుభాస్ చంద్ర బోస్, బులగాకుల మునీంద్రా రెడ్డి, గంగి శెట్టి వెంకటేశ్వర్లు,బండి వెంక ట్రరెడ్డి,వావిలేటి సుబ్బారావు,పిల్ల కుదుపు రాధ కృష్ణయ్య (చిన్ని), పిట్టబొయినబాస్కర్,పిట్టబొయిన నారయణ పాల్గొన్నారు.

మతోన్మాదుల నుండి దేశాన్ని లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం మినీ హాల్లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్ధంతి సందర్భంగా మతోన్మాతులను ఓడిద్దాం మత సామ్రాజ్యాన్ని కాపాడుకుందాం అనే అంశంపై సదస్సు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యువజన సంఘం మాజీ నాయకులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతు 1907వ సంవత్సరం లాయల్పూర్ జిల్లాలో భంగా గ్రామంలో జన్మించిన భగత్ సింగ్ చిన్నప్పటినుండే గద్దర్ వీరులు, స్వాతంత్ర పోరాట యోధుల ఉద్యమాలకు ఆకర్షితులై చదువుకునే రోజుల నుండే స్వాతంత్ర పోరాటంలో పాలుపంచుకున్నారని తెలిపారు. ముఖ్యంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి విద్యార్థుల్ని, యువకుల్ని పెద్ద ఎత్తున ఉద్యమాల్లోకి తీసుకురావడంలో కీలక పాత్ర వహించారని తెలిపారు.వారి స్వార్థం కోసం కాకుండా ఈ దేశం కోసం అతి చిన్న వయసులోనే నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన విప్లవ వీరులు అని కొనిఆడారు. ఆనాడు భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వం ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు పెట్టి పబ్బం కదుపుకోవాలని చూస్తే భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్, అల్లూరి,చంద్రశేఖర్ ఆజాద్ లాంటి వాళ్లు కుల, మతాలకతీతంగా భారతీయులందరినీ ఏకం చేసి పోరాటాల్లోకి తీసుకువచ్చారని తెలిపారు.1931 మార్చ్ 23న నవ్వుతూ వురి కంభం ఎక్కిన భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవుల యొక్క స్ఫూర్తితో తండోపతండాలుగా యువకులు స్వాతంత్ర పోరాటంలో పాల్గొనడం వల్లే దేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. నేడు సరిగ్గా సామ్రాజ్యవాద శక్తులు భారతదేశంలో చొరబడి ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నారని అన్నారు.నేడు దేశంలో పాలకులు నిరుద్యోగాన్ని,పేదరికాన్ని పెంచి పోషిస్తున్నారని కులం పేరుతో, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి ప్రయత్నాలు చేస్తున్నారని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు,కార్పొరేట్ వారికి చౌకబారుగా అమ్మివేస్తున్నారని తెలిపారు.ఇదీ తప్పని ప్రశ్నించిన మేధావులను, ప్రజలను దేశద్రోహం పేరుతోఈజైళ్లలోపెట్టిఅనచివేస్తున్నారని విమర్శించారు.తిరుగుబాటు చేయకుండాయువతియువకులందరినీకూడాడ్రగ్స్ లోముంచేత్తుతున్నారని ఆరోపించారు. దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగాన్ని పెంచి పోషించారని ఆరోపించారు. ప్రజల పైన ధరల భారం,అనేక నిర్బంధాలు పెరిగిపోయి ప్రజలు ఆర్థికంగా చితికిపోయారని తెలిపారు. కాబట్టి భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో భారతదేశం నుండి మతోన్మాదులను తరిమి కొట్టాలని లౌకిక,ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ జిల్లా అధ్యక్షులు బీపీ నరసింహఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం హర్ష జిల్లా అధ్యక్షులునరేంద్ర డివైఎఫ్ఐనాయకులుచైతన్య ఫయాజ్, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

సిటీ ఆఫ్ డ్రగ్స్‌గా మార్చిన ఘనత జగన్‌కే దక్కుతుంది

గద్దె రామకృష్ణ

విశాలాంధ్ర- కొండాపురం: తెలుగుదేశం యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గద్దె రామకృష్ణ మాట్లాడుతూ... ఇటీవల ఇంటర్ పోల్ ఇచ్చిన సమాచారంతో సిబిఐ అధికారులు నిన్న చేపట్టిన ఆపరేషన్ గరుడలో బ్రెజిల్ నుంచి విశాఖకు 25 వేల కేజీల డ్రగ్స్ తో వైఎస్సీపీ మాదకద్రవ్యాల ముఠా పట్టుబడిన భాగోతం అందరికీ తెలిసిన విషయమే. చివరికి విశాఖ నగరాన్ని గంజాయి ఎగుమతుల్లో, డ్రగ్స్ దిగుమతుల్లో నెంబర్ వన్ చేసాడు జగన్ రెడ్డి. "సిటీ ఆఫ్ డెస్టినీ" ని కాస్తా "సిటీ ఆఫ్ డ్రగ్స్" గా మార్చేశారు వైకాపా నేతలు. విశాఖ ను పరిపాలన రాజధానిగా కాదు డ్రగ్స్ రాజధాని గా చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుంది. తాడేపల్లి ప్యాలెస్ కనుసన్నల్లోనే డ్రగ్స్, గంజాయి మాఫియాలు చెలరేగుతున్నాయి. దేశంలో ఎక్కడ డ్రగ్స్ పట్టుబడినా దాని మూలాలు లింకులు మాత్రం తాడేపల్లి ప్యాలెస్ నుంచే బయటపడుతున్నాయి. నాడు 2021 లో విజయవాడలో (తాలిబన్ టు తాడేపల్లి) రూ.21 వేల కోట్ల విలువ చేసే హెరాయిన్ పట్టుపడితే నేడు విశాఖలో (బ్రెజిల్ తో తాడేపల్లి) రూ.1.60 లక్ష కోట్ల విలువ చేసే కొకెయిన్ ను సీజ్ చేయడం జరిగింది. నవ్యాంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ ని కాస్తా జగన్ రెడ్డి డ్రగ్గాంధ్రప్రదేశ్‌గా దిగజార్చడం సిగ్గుచేటు. రాబోయే ఎన్నికలలో తమ ఓటు అనే ఆయుధంతో ఈ అరాచకపు వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి జగన్ రెడ్డి పాలన నుంచి ఈ రాష్ట్రానికి విముక్తి కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా యువతకి పిలుపునిచ్చారు.

బిజెపి నుండి దేశాన్ని కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి) ప్రశ్నించిన మేధావులను, ప్రజలను దేశద్రోహం పేరుతో ఈ జైళ్లలో పెట్టి అనచివేస్తున్నారనివిమర్శించారు. ముఖ్యంగా దేశానికి వెన్నెముకనటువంటి రైతులను కార్పొరేట్ శక్తులకు ద్వారా వ్యక్తం చేస్తూ వ్యతిరేకంగా నల్ల చట్టాలను తెచ్చి రైతాంగాన్ని వ్యవసాయ రంగానికి దూరం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని దానిని సమర్థించే పార్టీలను రానున్నటు వంటి ఎన్నికలలో చెప్పవలసిన అవసరం ఉందని వారు అన్నారు .తిరుగుబాటు చేయకుండా యువతి యువకులందరినీ కూడా డ్రగ్స్ ముంచేత్తుతున్నారని ఆరోపించారు. దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగాన్ని పెంచి పోషించారని ఆరోపించారు. ప్రజల పైన ధరల భారం,అనేక నిర్బంధాలు పెరిగిపోయి ప్రజలు ఆర్థికంగా చితికిపోయారని తెలిపారు. కాబట్టి భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో భారతదేశం నుండి మతోన్మాదులను తరిమి కొట్టాలని లౌకిక,ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు శానవాస్, గంగపట్నం రమణయ్య ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా ఆంధ్రప్రదేశ్ యానాది సంక్షేమ సంఘంనాయకులుశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కాగడాల ప్రదర్శనలో అధిక సంఖ్యలో రైతులు యువజన సంఘం నాయకులు యానాదిసంక్షేమ సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్వడా వారోత్సవాలు

విశాలాంధ్ర-అనంతసాగరం: పోషణ పక్వడా వారోత్సవాలు మండలంలోని కచేరీ దేవరాయపల్లి, గౌరవరం గ్రామంలోనిఅంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వడ కార్యక్రమం శనివారం జరిగింది. కచేరీదేవరాయపల్లి అంగన్వాడి కేంద్రంలో అనంతసాగరం ప్రాజెక్ట్ పద్మావతి మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు చిన్నపిల్లలకు అవసరమయ్యే పోషక పదార్థాల గురించి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. పోషక పదార్థాల ను ప్రదర్శించి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శారద, ఐసీ సూపర్వైజర్ నాగమణి, కచేరీదేవరాయపల్లి అంగన్వాడీ వర్కర్లు రమ, ప్రమీల,లక్ష్మి గౌరవరం అంగన్వాడి వర్కర్లు నిర్మల, మదనిక మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ముస్లింలను మోసం చేసిన జగన్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఎన్నికలకు ముందు జగన్ చెప్పిన మాటలు వేరు, అధికారంలోకి వచ్చాక అంతా మోసమే. ఇంకోసారి ఆయన్ను ఎలా నమ్ముతాం. మళ్లీ మోసపోవటానికి సిద్ధంగా లేమంటూ కందుకూరు పట్టణంలోని ముస్లిం మహిళలు తమ మనసులోని మాటను బయటపెట్టారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు కి మద్దతు కోరుతూ ఆయన సతీమణి సౌజన్య 6వ వార్డు, విక్కిరాలపేట రోడ్డులో విజయబాలాజీ కళ్యాణ మండపం వద్ద నుంచి శనివారం సాయంత్రం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఆ ప్రాంతంలో ఎక్కువగా నివసించే ముస్లిం కుటుంబాల వద్దకు వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు పంచారు. ఈసారి తమ మద్దతు ఇంటూరి నాగేశ్వరరావు కే అని స్పష్టం చేశారు. సౌజన్య మాట్లాడుతూ ఏ బజారుకు వెళ్లినా, ప్రజలు తమ అవస్థల గురించి చెప్పుకొని కన్నీళ్లు పెట్టుకుంటున్నారని, ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని అందరం కలిసి ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. రాబోయే మూడు పార్టీల కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ ఇంటూరి నాగేశ్వరరావు న్యాయం చేస్తామని చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు షేక్ అహ్మద్ బాషా, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, వార్డు మహిళలు తహరా బేగం, షాహిదా, మహబూబ్ జానీ, నసీమా ఖరీమున్ వార్డు నాయకులు షేక్ ఫిరోజ్, మియాజాన్, ఇశ్రాని సలీం, జమీల్, అబ్దుల్ సయ్యద్, హుస్సేన్, దావూద్, హసీన్ తదితరులు పాల్గొన్నారు.

లాభాల బాటలో వేరుశనగ రైతులు

విశాలాంధ్ర – ఉలవపాడు :మండల పరిధిలో సముద్ర తీర ప్రాంతంలోని కరేడు నుండి చాకిచర్ల వరకు ఉన్న తీర ప్రాంతం వెంట ఇసుక నెల లో సుమారు 1200 ఎకరాలు రైతులు వేరు శనగ పండిస్తారు.అయితే ఈ సారి ప్రకృతి లో ఏర్పడ్డ అనిశ్చితి మరియు అదును తప్పి కురిసిన వర్షాల కారణంగా తొలుత పంట కొంత మేర దెబ్బతినింది .మరలా రైతులు వేరుశనగ పంటను సాగు చేయడం తో ఎకరాకు సగటున 45 బస్తాలు వరకు దిగుబడి వచ్చింది అయితే దానికి మద్దతు ధర గా ప్రభుత్వం 6377 నిర్ణయించింది కానీ బయట మార్కెట్ లో 7500 నుండి 8500 వరకు ఉండటం తో రైతులు బయట మార్కెట్ లోఅమ్ముకొని లాబా ర్జన గడిస్తున్నారు.

భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: నెల్లూరు నగరంలోని 17వ డివిజన్ డివైఎఫ్ఐ ప్రజా సంఘాల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగ బ్లడ్ క్యాంప్నె ల్లూరునగరం లోని స్థానిక పోలో సెంటర్లో భగత్ సింగ్వర్ధంతిసందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ రక్తదానశిబిరాన్ని అపోలో హాస్పిటల ప్రముఖ వైద్యులు శ్రీరామ్ సతీష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాదాల వెంకటేశ్వర్లు కట్టాసతీష్ మాట్లాడుతూ భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ భారత దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో ఉరికంభం ఎక్కినటు వంటి గొప్ప దేశభక్తులని ఆనాడు దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టినటువంటి మహనీయులని అట్లాంట వారిని ఆదర్శంగా తీసుకొని యువతీ యువకులు వారి బాటలో పయనించాలని ప్రతి సంవత్సరం ఇక్కడ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని దాదాపుగా 400 మంది దాకా రక్తదానం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపతిరాము సిపిఎం నగర నాయకులు పిట్ల సూర్యనారాయణ అల్లంపాటి శ్రీనివాస్ రెడ్డి నజీర్ ప్రసాద్ మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెజిటేబుల్ హత్ డే కార్యక్రమం

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు లో గల బి.అర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ నందు శనివారం 'వెజిటబుల్ హత్ డే'కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ పిల్లలు తాజా కూరగాయలు, ఆకుకూరలు, శాఖాహారం తీసుకోవడం వలన మంచి ఆరోగ్య వంతులుగా ఉంటారని,విద్యార్థుల ఎదుగుదలకు కావలసిన ప్రోటీన్స్ విటమిన్స్ లభిస్తాయని తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ.. నేటితరం విద్యార్థులు కూరగాయలు, ఆకుకూరల కంటే కేక్, పిజ్జా,న్యూడిల్స్, చాక్లెట్స్,వంటి జంక్ ఫుడ్ పై ఆసక్తి కనబరుస్తున్నారని వాటికి దూరం చేయవలసిన బాధ్యత తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల మీద ఉందని ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు విజ్ఞానంతో పాటు సృజనాత్మకత పెంపొందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థ ల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కాలేజ్ డైరెక్టర్ బి.నరేంద్ర బాబు,తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్

విశాలాంధ్ర–అనంతసాగరం: మండలంలోని సోమశిల గ్రామంలోని సచివాలయాన్ని శనివారం మండల తాసిల్దార్ నరసింహారావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సర్టిఫికెట్లు మంజూరులో ప్రజాప్రతినిధులు బొమ్మలు లేకుండా చూసుకోవాలని సచివాలయం ఉద్యోగస్తులకు తాసిల్దార్ నరసింహారావు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గిరీష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, గ్రామ రెవెన్యూ అధికారి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర – మర్రిపాడు: మండల కేంద్రం లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో 93వ భగత్ సింగ్ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా రైతు సంఘం కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన వీరుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. నిండైన దేశభక్తితో స్వాతంత్రం కోసం పోరాడి బ్రిటిష్ వారిని ఎదిరించి నిలబడిన గొప్ప యోధుడు అంటూ స్మరించుకున్నారు. భగత్ సింగ్ యొక్క దేశభక్తి నేటి యువతకు ఎంతో ఆదర్శప్రియమని పలువురు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ రంతుల్లా, మహమ్మద్ గౌస్, సిఐటియు ప్రధాన కార్యదర్శి రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ముంగమూరు సెక్టార్లో పోషన్ పక్వాడ

విశాలాంధ్ర–బిట్రగుంట: బోగోలు మండలం ముంగమూరులో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణ అధికారి కోటేశ్వరి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి హాజరైన గర్భవతులు బాలింతలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ స్త్రీలు గర్భవతిగా ఉన్న నాటినుండి బలవర్ధకమైన సంపూర్ణ పోషణ విలువలు కలిగిన చిరుధాన్యాలు ఆకుకూరలు పండ్లు ఆహారంగా తీసుకోవడం వలన స్త్రీలలో రక్తహీనత నివారించి బలమైన బిడ్డకు జన్మనివ్వడం జరుగుతుందన్నారు పుట్టిన బిడ్డకు కూడా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. జక్కపల్లి గూడూరు సెక్టారు ఎబి కండ్రికలో కూడా ఆసెక్టారు ఇన్చార్జ్ సూపర్వైజర్ సుప్రజా అద్వర్యంలో పక్వాడా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పై కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి సుజాత అంగన్వాడి కార్యకర్తలు సునీత శ్రీలత కోటేశ్వరమ్మ వాసవి అయితాంబ తిరుపతమ్మ శిరీష తదితరులు పాల్గొన్నారు .

మాలకొండ ఆలయ హుండీ లెక్కింపు

ఆదాయంగా రూ6.83.444

విశాలాంధ్ర–వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారి పంచాయితీలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి స్వామి శనివారం ఆదాయము వివిధ రూపాలలో అష్టోత్తరం రూ 6200 కుంకుమార్చన రూ 2920 వివాహములూ రూ 1000 తలనీలాలూ రూ 28925 వాహన పూజలు రూ2680 ప్రత్యేక దర్శనం రూ1.67.800 స్థల పురాణము రూ 840 రూము అద్దెలు రూ 30960 కవర్లు రూ 5100 లడ్డు ప్రసాదము రూ 1.97.745 అన్నదానము రూ 2.09.914 విరాళం రూ 18400 శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి మాలకొండ కి రూ6.83.444ఆదాయము లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలియజేశారు

పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి:సిడిపిఓ

విశాలాంధ్ర–రాపూరు : రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి లోని గోనుపల్లి సేక్టర్ పరిధిలోని పెనుబర్తి అంగన్వా డి కేంద్రంలో సిడిపిఓ సునందన పర్వేక్షణలో సూపర్ వైజర్ రాజ్యల క్ష్మీ అద్వార్యాన శనివారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. పిల్లల తల్లులకు,బాలింతలకు, గర్భవతులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం జరిగింది. గోను పల్లి సేక్టర్ సూపర్ వైజర్ రాజ్యాలక్ష్మీ తెలియజెసారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు,పిల్లల తల్లులు,బాలింతలు,గర్భవతులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి :పిడిఎస్యూ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఈరోజు నెల్లూరు సిటీలో భగత్ సింగ్ సభ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు షారుఖ్ మాట్లాడుతూ దేశంలో చదువుకున్న విద్యార్థికి ఉద్యోగం ఉపాధి కావాలని పోరాడన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నిరుద్యోగ సమస్య పెరిగిపోగా ప్రభుత్వ సంస్థలను ఆదాని అంబానీ టాటా వాళ్లకు అమ్మేస్తున్నారన్నారు. విద్యార్థులు యువత చదువుకున్న విద్యార్థికి ఉద్యోగం రావాలంటే ఉద్యమాల చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్, అశోక్, ఆశీర్వాదం, వినోద్ పాల్గొన్నారు

బుర్రకు మద్దతు తెలిపిన కాపు నేతలు

విశాలాంధ్ర–లింగసముద్రం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ్ని లింగసముద్రం గ్రామ పంచాయతీ కాపు సామాజిక వర్గం బలిజ పాలెం నాయకులులి శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకొని తమ సంపూర్ణ మద్దతు మధుసూదన్ యాదవ్కు తెలపటమే కాకుండా ఆయన విజయం కోసం శ్రమిస్తామని పేర్కొన్నారు.

శ్రీ మహావిష్ణువుకు అభిషేకాలు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర –రాపూరు : రాపూరులోని మద్దిల మడుగు సమీపంలో వెలసి యున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీ అ య్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం శ్రీశ్రీశ్రీ మహావిష్ణు వు కి అభిషేకాలు ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు రాముస్వామి వేదమంత్రాల నడుమ వైభ వంగా జరిగింది.ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గ కమిటీ తెలియజెస్తూ ప్రతి బుధవారం అయ్యప్ప స్వామికి, ప్రతి శుక్రవారం శ్రీఆది మహాలక్ష్మి దేవికి, ప్రతి శనివారం శ్రీ మహావిష్ణువుకు, ప్రతి మంగళ వారం శ్రీ సుబ్రమణ్యం స్వామికి, అభయాంజనేయునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, భక్తులు స్వామి వార్ల అభిషేకాలు, ప్రత్యేక పూజల్లో పా ల్గొని స్వామివార్ల,అమ్మ వార్ల కృపాకటాక్షలు పోందగలరని నిత్యం పూజలు నిర్వహించడం జరుగుతు న్నాయని, భక్తులు దేవస్థానంలో అభి షేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించ దలచిన భక్తులు ముందురోజు తెలియ జెయవలయునని ఆలయ కమిటి తెలియజెసారు.

సంపూర్ణ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర–కందుకూరు రూరల్: గర్భవతులు, బాలింతలు ,చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని అంగన్వాడీ కార్యకర్త లలితలక్ష్మీ అన్నారు. మండలంలోని మోపాడు సచివాలయం పరిధిలో పోషణ్ పక్వాడా కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను సంపూర్ణ పోషక కేంద్రాలని సూచించారు. చిన్నారుల తల్లులలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. చిరుధాన్యాలు వినియోగము ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. చిరు ధాన్యాలు ఉపయోగించడం వలన గర్భిణులు, కిషోర్ బాలికలలో రక్త హీనత సమస్యలు తొలగిపోతాయని చెప్పారు. ఈ సమావేశంలో అంగన్వాడీ కార్యకర్తలు శ్రీలక్ష్మి, సుభాషిణి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరులో టీబీ వ్యాధిపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర–గుడ్లూరు: ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా ఈ రోజు గుడ్లూరు నందు టీబీ వ్యాధి గురించిన అవగాహన కార్యక్రమం, మరియు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిబ్బంది తో వైద్య అధికారి మారుతీరావు టీబీ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సభిహసుల్తానా, ఆయుష్ డాక్టర్ విమల ప్రియదర్శిని సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న చంద్రబాబు

విశాలాంధ్ర-రాపూరు : తెలుగుదేశం పార్టీ జాతియ ఆధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం పెంచల కోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనర సింహ స్వామి వార్లను దర్శించకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం బేగంపేట ఎయిర్ పోర్టు నుండి ప్రత్యేక హెలికాప్టార్లో బయలుదేరి పెంచలకోనకు సమీపంలోని గోనుపల్లిలో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌లో మధ్యాహ్నం చేరగానె జిల్లా ముఖ్య నాయకులు నెల్లూరు ఎంపి అభ్యర్ది వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరురూర ల్ అభ్యర్ధి శ్రీధర్ రెడ్డి, సర్వేపల్లి అభ్యర్ధి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సూళ్లూరుపేట అభ్యర్థి నెలవెల, మాజీ ఎంఎల్ఏ వేంకటగిరి నియేజకవర్గ ఇంచార్జీ కురు గొండ్ల రామకృష్ణ, వేంకటగిరి నియేజక వర్గ అభ్యర్ధి కురుగొండ్ల లక్ష్మీ ప్రియ,ముఖ్యనాయకులు కలిసి పుష్ప గుచ్చంలు స్వాగతం పలికారు.అక్కడినుండి రోడ్డు మా ర్గాన పెంచలకోనకు చేరుకోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్లను దర్శించు కోని పండితులు,అర్చకుల వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 4.30 గంట లకు గోనుపల్లిలో నుండి హెలికాప్టార్లో భయలుదేరారు. వేంకటగిరి నియేజక వర్గ మాజీ ఎంఎల్ఏ వెంకటగిరి నియోజవర్గ ఇంచార్జీ అద్వర్యాంలో మండల నాయకులు మండల అద్యక్షులు వేంకటేశ్వర రెడ్డి తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్లపుడి రాఘవరెడ్డి, రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యనిర్వహక కార్యాదర్శపచ్చి గళ్ల రత్నయ్య,రాపూరు పట్టణ అ ధ్యక్షులు ఏదోటి కోటీశ్వర నాయు డు రెండు రోజులు గా ఏర్పాట్లు కార్యక్రమాలు నిర్వహించారు వీరితో పాటు మండల నాయకులు, కార్యకర్యలు ఏర్పాట్లతో కార్యక్రమాన్ని విజయవంతం చెసారు.

సర్వేపల్లిలో ఇక కాకాణి కథ ముగిసినట్టే : సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : తెలుగుదేశం పార్టీలోకి చేరికలు ఊపందు కున్నాయి. వెంకటాచలం మండలం చెముడుగుంటకు చెందిన దొడ్ల అశోక్ ఆధ్వర్వంలో వై.సి.పి నుండి టీడీపీలో చేరిన 20 కుటుంబాలను కండువాలు కప్పి టీడీపీలోకి సోమిరెడ్డి ఆహ్వానించారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే 1994 నాటి పరిస్థితులు కనిపిస్తున్నాయని, భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నానని సోమిరెడ్డి దీమా వ్యక్తం చేశారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : భగత్ సింగ్ 93వ వర్ధంతిసందర్భంగా స్థానిక ఆజాద్ సెంటర్ నందు భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడుతూ వ్యాపారం పేరుతో బ్రిటిష్ వారు మన దేశంలో చొరబడి దేశాన్ని పాలించే స్థాయికి ఎదిగారు దాదాపు రెండు వందల సంవత్సరాలు దేశ పౌరుల్ని చిత్ర హింసలకు గురి చేశారు దేశ పౌరులను బానిసలుగా మార్చారు మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టి విభజించి పాలించారు అలాంటి సమయంలో దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఒక యువకిశోరం సర్దార్ భగత్ సింగ్ దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. మన దేశాన్ని అభివృద్ధి పరిచే విధంగా యువకులు ఏకం కావాలిముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, గోపాల్, అహ్మద్ భాషా, లతీఫ్, మా భాష, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి వారికల్యాణం

విశాలాంధ్ర- రాపూరు : పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామి కి ఉద యం గం.4 అభిషేకం, గం.10.30.కి కళ్యాణోత్సవం,మరియు సాయం త్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆది లక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకు లు,వేదపండితుల మంత్రో చ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రధీపాలంక రణ సేవ వైభవంగా నిర్వహించడమైనది భక్తులు నేత్రా నందంగా దర్శించుకోన్నారు. భక్తుల కుఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచి నీరు సర ఫరా,అన్నదానం మొదలగు కార్యక్ర మాలు ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహ ణాధికారి కె విజయ సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వ హించారు.

కంటైనర్ టెర్మినల్ చెన్నైకి తరలింపు-గాలిలో ఉద్యోగుల బతుకులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: అదాని కష్టపడటం పోర్ట్ కంటైనర్ టెర్మినల్ ను చెన్నై పోర్టుకు తరలించడంతో ఆయా కంపెనీలకు చెందిన ఉద్యోగులను తొలగించడంతో వారి బతుకులు గాలిలో దీపంలా తయారయ్యాయని కంటైనర్ టెర్మినల్ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం గోపాలపురం వద్ద విలేకరులతో మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టును దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభిస్తే, ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదాని కలిసి కంటిన్యూర్ టెర్మినల్ వ్యాపారాన్ని పూర్తిగా చెన్నైకి తరలించారు అన్నారు. కఠిన తిరునల్ వెళ్ళిపోవడంతో ఈ పోర్టుపై ఆధారపడి వ్యాపారం లావాదేవీలు చేసి కంపెనీలు తమ కార్యాలయాలను మూసివేసాయన్నారు. ఆయా కార్యాలయంలో పనిచేసే సుమారు పదివేల మంది ఉద్యోగుల బతుకులు నేడు ప్రశ్నార్థకంగా మారాయని, తమ పిల్లల స్కూల్ ఫీజులు కూడా కట్టుకొని లేక దీనావస్తులు బతుకులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కంటైనర్ టెర్మినల్ తిరిగి తన వ్యాపార కార్యకలాపాలను కొనసాగించేందుకు టిడిపి, బిజెపి, జనసేన, సిపిఐ, సిపిఎం పార్టీలు తాము చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపాయ అన్నారు. అలాగే అధికార వైయస్సార్ పార్టీ కూడా కలిసి రావాలని కోరారు. సర్వేపల్లి ప్రజలు ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాకాని గోవర్ధన్ రెడ్డి తాము చేసే న్యాయపరమైన పోరాటానికి తమ వంతు సహకారం అందించాలని వారు కోరారు. తమ పోరాటాన్ని ఉధృతం చేసేందుకై కోర్టు పరిసర ప్రాంతాల రైతులను కూడా కలుపుకొని సుమారు 1000 మందితో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వారు తెలిపారు. మా ఉద్యమంలో తమకు మద్దతు ఇచ్చిన వారినే రానున్న ఎన్నికల్లో సర్వేపల్లి లీడర్ గా ప్రజలు ఎన్నుకుంటారని వారు తెలిపారు. అలాగే కంటైనర్ కంపెనీల వద్ద పనిచేసే కార్మికులు తరలిపోవడంతో ఉపాధి లేక ఇటీవల బొగ్గు నౌకలో పనిచేసేందుకే వెళ్లి ప్రమాదవశాత్తు కూడా ఇద్దరు స్థానిక కార్మికులు మరణించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కంటైన టెర్మినల్ పోరాట కమిటీ నాయకులు రామారావు, ఆనంద్, అజయ్, దిలీప్ కుమార్, శ్రీను, సుమన్, కిషోర్, ఫరీద్, భాగ్యరాజ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిసాం: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : స్వాతంత్ర సమర యోధులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతిని శనివారం నాడు స్థానిక ఏఐఎస్ఎఫ్ కార్యాలయం నందు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యలపరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు సాగిస్తామన్నారు. అతిచిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు.నాడు స్వేచ్ఛస్వాతంత్రం,ప్రజాస్వా మ్యం,లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు, మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు, యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తనప్రాణాలనుసైతంలెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని అన్నారు, దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివం వర్మ, అబ్దుల్,అల్తాఫ్, సందీప్, మౌళి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ 92 వ వర్ధంతి వేడుకలు సిపిఐ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శి పి.మాలకొండయ్య మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామం కోసం తన జీవితాన్ని తృణపాయంగా అర్పించిన భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు ఆశయాలను కొనసాగిస్తూ భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువకులంతా భగత్ సింగ్ లాగా మారి దేశంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి అరాచక పాలన పై తిరుగుబాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, కార్యవర్గ సభ్యులు ఎస్.కె హుస్సేన్, వై ఆనందమోహన్, నాయకులు బాల బ్రహ్మచారి, కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు దుర్గాప్రసాద్, శ్రీకాంత్, రాము, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ పక్వాడ పక్షోత్సవాలు ముగింపు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు మున్సిపా లిటీ పరిధిలోని 29 వ వార్డు దూబగుంట ఒకటవ అంగన్ వాడీ కేంద్రంలో బి సెక్టారు నిర్వహించిన "పోషణ హార పక్షోత్సవాలు"ముగింపు దశ సందర్భంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ శర్మిష్ట ప్రకాశం, హాజరైనారు. సీడిపిఓ మాట్లాడుతూ, అంగన్వాడి కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. తమ పరిధిలోని గర్భవతులు బాలింతలకు కిశోర బాలికలకు , పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ప్రతి తల్లి తన బిడ్డలకు పోషక విలువలతో కూడిన ఆహారం పెట్టే విధంగా తల్లులకు అవగాహన కల్పించి, పౌష్టికాహారం పిల్లల మేధో శక్తి మరియు చురుకుదనం మీద ఎంత ప్రభావం చూపిస్తుందో తెలియజేశారు. గ్రామంలో అన్ని శాఖల ఉద్యోగులతో కలిసి సమన్వయంతో పని చేస్తూ గ్రామంలోని పిల్లలందరికీ, ఆట,పాటలతో కూడిన విద్య మరియు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందింపజేసి మా గ్రామాన్ని సుపోషిత గ్రామముగా మార్చటానికి మా వంతుగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి సూపర్ వైజర్ లక్ష్మీ దేవమ్మ, అంగన్వాడి కార్యకర్తలు.. నల్లపు మాధవి, ఎస్ కే రహం తున్నీస, ఎన్ సుభాషిని,బి పద్మ, బి ఈశ్వరమ్మ, కే అరుణ, ఎం అంజలి, ఎం అరుణ, సి హెచ్ ఉషారాణి, జి చెంచురత్నం పి పద్మ, వై రాజేశ్వరి, పి ఝాన్సీ రాణి, ఎం బేబీ ఝాన్సీ, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

సాగరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-అనంతసాగరం : మండల కేంద్రమైన అనంతసాగరంలోని సహకారసంఘంసొసైటీ ఆధ్వర్యంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారుల మాటవిని మోసపోవద్దని ఆయన అన్నారు. రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని ధాన్యం కేంద్రాలలోనే అమ్మాలని ఆయన సూచించారు. రైతులకు ధాన్యం తరలించేందుకు ఉచితంగా గోన సంచులు రవాణా ఖర్చులు ప్రభుత్వమే పరుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది బాబు, తదితరులు పాల్గొన్నారు.